# కొల్లాపూర్ ప్రగతి సూపర్

- ఐకాన్‌లా పాలమూరు ప్రాజెక్టు
- సోమశిల-సిద్ధేశ్వరం బ్రిడ్జికి రూ.975 కోట్లు మంజూరు
- రూ.887 కోట్లతో 167-కే హైవే
- వంద పడకల దవాఖానకు శ్రీకారం
- ఉద్యానవన, పాలిటెక్నిక్ కళాశాలు మంజూరు
- ఎమ్మెల్యే బీరం చొరవతో మారిన రూపురేఖలు

కొల్లాపూర్, నవంబర్ 17: ఉమ్మడి పాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కొల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ హయాంలో ప్రగతిలో పరుగులు పెడుతున్నది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కృషితో ఫలించింది. దీంతో అనతికాలంలో ప్రగతిబాట పట్టింది. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు అంచున ఉన్న కొల్లాపూర్ నియోజకవర్గం రూపురేఖలే మారిపోయాయి. సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికి ఉన్న సంబంధాల కారణంగా నిధుల వరద పారించారు. రూ.887కోట్లతో కల్వకుర్తి (167కే )నుంచి కొల్లాపూర్ మీదుగా( తెలంగాణలో 87.కి.మీ ) నాలుగు వరుసల జాయతీ రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య సోమశిల-సిద్ధేశ్వరం కృష్ణానదిపై ఐకానిక్ తీగల వంతెన నిర్మాణానికి రూ.975కోట్లు మంజూరయ్యాయి. దీంతో కొల్లాపూర్ పట్టణం దశ మారుతూ జంక్షన్‌గా ఆవతరించనున్నది. ఇటు సాగు, తాగునీటిరంగాలతో రహదారుల విస్తరణ, కొల్లాపూర్ పట్టణంలో చౌరస్తాలు సుందరీకణ, పార్కుల ఏర్పాటుతో రూపురేఖలు మారాయి. రూ.6కోట్లతో మాతా శిశు సంరక్షణ కేంద్రం, రూ.9లక్షలతో డయాలసిస్ సెంటర్, అధునాతన వైద్య పరికరాలతో బస్తీ దవాఖానల ఏర్పాటుతో పేదలకు వైద్యం అందుబాటులోకి వచ్చింది. రూ.23కోట్లతో వంద పడకల దవాఖాన పనులు చురుకుగా సాగుతున్నాయి. రూ.కోటితో చుక్కాయపల్లి మినీ ట్యాంక్‌బండ్ పూర్తి కాగా రూ.4కోట్లతో పెంట్లవెల్లి చౌటచెరువు మినీ ట్యాంక్‌బండ్, వెడల్పు పనులు అసంపూర్తిలో ఉన్నాయి. మన ఊరు-మన బడి కింద నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సుమారు 30 పాఠశాలల్లో అన్నిరకాల వనరులను కల్పించారు. పల్లెలు, పట్టణంలోనూ తెలంగాణ క్రీడాప్రాంగణాలు ఏర్పాటుతోపాటు తెలంగాణ హరితహారంలో భాగంగా ప్రకృతి వనాలు, నర్సరీల ఏర్పాటుతో పల్లెలన్నీ పచ్చదనం సంతరించుకుంది. కొల్లాపూర్ మండలం రెగుమాన్‌గడ్డ వద్ద శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా రూ.52,500కోట్లతో నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లోని 12.40లక్షల ఎకరాలకు సాగు, 70మండలాల్లో 1546 చెరువులు నింపేలా, ఆయకట్టు గ్రామాలకు తాగునీరందించే భారీ ప్రాజెక్టు ఇక్కడే ఉండడం విశేషం. ఈ ప్రాజెక్టులో నార్లాపూర్ వద్ద మొదటి లిఫ్ట్‌లో ఒక మోటార్‌ను సెప్టెంబర్ 16న సీఎం కేసీఆర్ లాంచనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చొరవతో ప్రత్యేక అభివృద్ధి నిధులను మంజూరు చేయించి కొల్లాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారి వెంట రాయికట్టుతో డివైడర్లను నిర్మించడం, దానిపై వివిధ రకాల ఆహ్లాదానిచ్చే పూల మొక్కలను నాటడంతో కొల్లాపూర్‌కు కొత్తందాన్ని తీసుకొచ్చాయి.

**జరిగిన అభివృద్ధి వివరాలు**

నాడు ఉమ్మడి పాలనలో కరువుకాటకాలు, వలసలకు నిలయమైన కొల్లాపూర్ నియోజకవర్గం నేడు సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో సాగు, తాగునీటి రంగాలకు పెద్ద పీటవేసి ఈ ప్రాంతం నుంచే ఉమ్మడి పాలమూరుతోపాటు పొరుగు జిల్లాలకు నీటిని తరలించేందుకుగానూ రూ52.500కోట్లతో చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తికావచ్చాయి. 8.51 టీఎంసీల నీటినిల్వ సామర్థ్యంతో అంజనగిరి రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2టీఎంసీల నీరు ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ ఉమ్మడి జిల్లాల్లోని 12.40 లక్షల ఎకరాలు, 1546 చెరువులు నింపుతూ, ప్రతి గ్రామానికి తాగునీటినందించే పనులు అందితమ దశకు చేరాయి. అలాగే కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలో కృష్ణానది నీటిని రూ,5,900కోట్లతో మిషన్‌భగీరథతో సుమారు 6వేల గ్రామాలకు ఇంటింటికీ తాగునీరందుతుంది. ఇక్కడి ఎంజీకేఎల్‌ఐ ప్రాజెక్టు ద్వారా కొల్లాపూర్ నియోజకవర్గంలో 1.20లక్షల ఎకరాలకు సాగునీరందడంతో రైతులు రెండు పంటలు పండించుకొని ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. ప్రతి గ్రామంలో రైతువేదికలు, హరితహారం, 24గంటలు కరెంట్, వైకుంఠధామాలు, క్రీడాప్రాంగణాలు, మన ఊరు-మనబడి ద్వారా 30 పాఠశాలల్లో సౌకర్యాల కల్పన జరిగింది. ఆసరా, వికలాంగులు, ఒంటరి మహిళలు, డయాలసిస్, ఎయిడ్స్ రోగులకు సైతం పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. నియోజకవర్గంలో రూ.6.40కోట్లతో 32 రైతువేదికల నిర్మాణంతో సంబంధిత అధికారులు, రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. పాన్‌గల్ మండల కేంద్రంలో సహాయ వ్యవసాయశాఖ కార్యాలయం, కొల్లాపూర్‌లో ఆర్‌అండ్‌బీ సబ్ డివిజన్ ఆఫీస్, రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటై ప్రజలకు వినియోగంలోకి వచ్చాయి. పెంట్లవెల్లిలో రూ.1.80కోట్లతో ఎంపీడీవో కార్యాలయం, రూ.కోటితో చుక్కాయపల్లి మినీ ట్యాంక్‌బండ్, రూ.4కోట్లతో చౌటచెరువు మినీట్యాంక్ బండ్ పనులు, రూ.1.80కోట్ల కేజీబీవీ పాఠశాల/కళాశాల భవనం నిర్మాణం పూర్తయి విద్యాబోధన కొనసాగుతుంది. రూ.6కోట్లతో మాతాశిశు సంరక్షణ కేంద్రం, రూ.9లక్షలతో డయాలసిస్ సెంటర్ వినియోగంలోకి వచ్చింది. అదేప్రదేశంలో రూ.23కోట్లతో వందపడకల దవాఖాన పనులు జరుగుతున్నాయి. వీపనగండ్ల, పాన్‌గల్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లో రూ.30కోట్లతో 10 చెక్కు డ్యాంలు నిర్మించింది. వీపనగండ్లలో 30 పడకల దవాఖాన, రూ.3.20కోట్లతో పెద్దకొత్తపల్లి, కోడేరు తాసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలు జరుగుతున్నాయి. రూ.887 కోట్లతో కల్వకుర్తి (167కే) వయా కొల్లాపూర్ మీదుగా(తెలంగాణలో 87కి.మీ)వరకు ఫోర్‌లైన్ జాతీయ రోడ్డు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. అలాగే రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య సోమశిల-సిద్ధేశ్వరం కృష్ణానదిపై ఐకానిక్ తీగల వంతెన నిర్మాణానికి రూ.975కోట్లు మంజూరయ్యాయి.


కొల్లాపూర్ వద్ద కొనసాగుతున్న హైవే పనులు


నార్లాపూర్ రిజర్వాయర్‌లోకి విడుదలవుతున్న నీరు(ఫైల్)

# అభివృద్ధి అడ్డా అలంపూర్ గడ్డ

- రూ.786 కోట్లతో తుమ్మిళ్ల ప్రాజెక్టుకు శ్రీకారం
- 25 వేల ఎకరాల నుంచి 55 వేల ఎకరాలకు జలాలు
- రూ.13.50కోట్లతో ఆర్డీఎస్ కాల్వలో పూడికతీత
- ఇరిగేషన్ కోసం రూ.384 కోట్లు మంజూరు
- అయిజ బల్దియాలో రూ.44.80 కోట్లతో అభివృద్ధి

అలంపూర్, నవంబర్ 17: 60ఏండ్ల నుంచి జరగని అభివృద్ధి పనులను తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ చేసి చూపించారు. ఏపీ, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన అలంపూర్ నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలను తీర్చేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ రూ.786కోట్లతో తుంగభద్ర నదీతీరంలో రాజోలి మండలం తుమ్మిళ్ల వద్ద ఎత్తిపోతలు ప్రారంభించారు. ఫేస్-1లో భాగంగా రూ.134 కోట్లతో తుమ్మిళ్ల పంప్ హౌస్, స్టచ్చర్ నిర్మాణం, సబ్ స్టేసన్ నిర్మాణం పను లు పూర్తిచేశారు. కొంతమేరకు ఆయకట్టు భూములకు సాగునీరందించారు. ఫేస్-2 దాదాపు రూ.490 కోట్లు వెచ్చించి మల్లమ్మకుంట, జూలేకల్, వల్లూ రు రిజర్వాయర్లు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో భాగంగా గ్రామాలు, పట్టణాలను అభివృద్ధి చేశారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న పారదర్శక పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తూన్నాయి.

**జరిగిన అభివృద్ధి పనులు**

నియోజకవర్గంలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీలు అన్నివిధాల అభివృద్ధికి నోచుకున్నాయి. నియోజకవర్గం కేంద్ర బిందువుగా ఉన్న అలంపూర్ చౌరస్తాలో రూ.21కోట్లతో వంద పడకల దవాఖాన, అయిజ మండలంలో 30 పడకల దవాఖానలో అధునీకరణ పనులకు రూ.80లక్షలు, అలంపూర్ ఐసీయూలో ఆధునీకరణ కోసం రూ.60లక్షలు, డయాలసిస్ కోసం రూ.60 లక్షలు, పట్టణంలోని సీహెచ్‌సీ దవాఖాన, మార్చురీ మరమ్మతుకు రూ.2కోట్ల 8లక్షలు ఖర్చు, రూ.3కోట్ల60లక్షలతో 18 హెల్త్ సబ్ సెంటర్ల ఏర్పాటు, డిగ్రీ కళాశాలలు, మండలానికో కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాల, ఇరిగేషన్ పరంగా తుమ్మిళ్ల ఎత్తిపోతల నుంచి 55వేల ఎకరాలకు సాగునీరు, మల్లమ్మకుంట రిజర్వాయర్, రూ.13.50కోట్లతో ఆర్డీఎస్ కాలువలో పూడిక తీత పనులు, రూ.కోటి30లక్షలతో తుంగభద్ర నదిపై గుందిమల్ల, బుక్కాపురం ఎత్తిపోతల పథకాల మరమ్మతుకు కేవలం ఇరిగేషన్ కోసమే రూ.384కోట్ల నిధులు ప్రభుత్వం ఖర్చు చేసింది.

**మున్సిపాలిటీల్లో...**

నియోజకవర్గంలోని అలంపూర్, వడ్డేపల్లి, అయిజ మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి. మొదట ఒక్కో మున్సిపాలిటీకి రూ.10కోట్ల చొప్పున మంజూరు కాగా సెంట్రల్ డివైడర్ కం లైటింగ్, డ్రైనేజీ పనులు, వార్డుల్లో సీసీ రోడ్డు పనులు, పార్కులు, వైకుంఠధామాలు, వెజ్ నాన్‌వెజ్ మార్కెట్లు నిర్మించారు. గతనెలలో జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన సందర్భంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట మేరకు ఒక్కో మున్సిపాలిటీకి రూ.25కోట్ల చొప్పున మంజూరు చేశారు. అదేవిధంగా ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.10లక్షల చొప్పున మంజూరు చేయడంతో మరింత అభివృద్ధికి సాధ్యమైంది. బాలికల ఉన్నత చదువుల కోసం అలంపూర్‌కు మహిళా డిగ్రి రెసిడెన్షియల్ కాలేజీ ఇప్పటికే మంజూరైంది. అయిజ మున్సిపాలిటీలో రూజ44.80 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్ డివైడర్, మిషన్ భగీరథతో ఇంటింటికీ కొళాయిలు, పార్కుల ఏర్పాటు, అంతర్గత సీసీరోడ్లు, డ్రైనేజీలు, పట్టణంలో బీటీరోడ్లు, వైకుంఠధామాలు తదితర పనులు పూర్తయ్యాయి.

**అన్ని గ్రామాలకు రోడ్లు**

ఏదైన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే రోడ్డు, రవాణా, నీటి సౌకర్యం, కరెంటు తప్పనిసరి. అటువంటి తరుణంలో ప్రభుత్వం నియోజకవర్గంలోని ప్రతిపల్లెకు మండల కేంద్రాలను కలుపుతూ.. తారురోడ్డు వేయించడం, సబ్‌స్టేషన్ ఏర్పాటు, మిషన్ భగీరథ పథకం నుంచి ప్రతిఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడం జరిగింది. పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్స్ నుంచి రూ.56కోట్లు ఖర్చు చేసింది. ఆర్‌ఎండ్‌బీ శాఖ నుంచి రూ.26కోట్లతో వంతెనల నిర్మాణాలు, రూ.40కోట్లతో అవకాశమున్న ప్రతిగ్రామానికి తారురోడ్డు వేయించి రవాణా సౌకర్యాలు మెరుగుపర్చింది.

**ఇదివరకే కేటాయించిన ర్యాలంపాడు-అలంపూర్ వంతెన**

రాష్ట్ర సరిహద్దులో అలంపూర్ మండలం ర్యాలంపాడు, సుల్తానాపురం, జిల్లేలపాడు తదితర నది ఆవలి గ్రామాలకు సరైన రోడ్డుమార్గం లేకుండే. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీరు, తెలంగాణ ప్రభుత్వ విద్యుత్, గతంలో ఏపీ ప్రభుత్వం నుంచి విద్యుత్ వచ్చేది. తుంగభద్ర నదిపై రూ.35కోట్లతో అలంపూర్- ర్యాలంపాడు గ్రామాల మధ్య నదిపై వంతెన నిర్మించిన తర్వాత రాకపోకలతోపాటు మన విద్యుత్, మనతాగు నీరు అందుతున్నది. రూ.9కోట్లతో తారురోడ్డు, వంతెన పనులు కొనసాగుతున్నాయి. రూ.13కోట్లను ఆర్డీఎస్ డి-24నుంచి 40వరకు ఆధునీకరణ పనులకు కేటాయించారు.

**బీఆర్‌ఎస్‌కు ప్రజలే.. బలం బలగం**

ప్రజలే పార్టీకి బలం బలగం.. ప్రజాసంక్షేమ పథకాలే ప్రభుత్వానికి శ్రీరామ రక్ష అన్నారు. పారదర్శక పాలన అందిస్తున్న కేసీఆర్ రామరాజ్యం స్థాపించాడు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వందశాతం అమలు చేస్తూ తోటి రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పథకాల అమలు క్షేత్రస్థాయిలో నేను అమలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను. పిలిస్తే పలికే నాయకుడిలా ధనిక, పేద తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఉన్న అభ్యర్థిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిండెంట్ సెలక్ట్ చేశారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం, బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడును నియోజకవర్గ ప్రజలు మరోమారు ఆదరిస్తారనే నమ్మకం బలంగా ఉంది.


అలంపూర్‌లోని చౌరస్తాలో 100 పడకల దవాఖాన